జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 21 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 81 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA  http://www.prajajyothinews.com  Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967







# జై గణేశ దేవా..

## జన సంద్రమాయె తోవ

## మహాగణపతి చెంత రద్దీ

**ఖైరతాబాద్**

అటు నిమజ్జన కోలాహలం.. ఇటు మండపాల్లో అన్నదానం.. ఆదివారం నగరంలో ఏ గల్లీలో చూసినా ఆధ్యాత్మికత ఉట్టిపడింది. వినాయక చవితి ఉత్సవాలు ఏడో రోజుకు చేరడంతో నెక్లెస్ రోడ్డులో నిమజ్జనాల సందడి నెలకొంది. సెలవు రోజు కావడంతో ఆయా మండపాల నుంచి విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌కు తరలివచ్చాయి. పీపుల్స్ ప్లాజాలో 8 క్రేన్లు, నెక్లెస్ రోడ్ ఎంఎంటీఎస్ ఎదుట మరో రెండు క్రేన్లు ఏర్పాటు చేసి నిమజ్జనం చేస్తున్నారు. ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లలో నిమజ్జన ప్రక్రియ మొదలు పెట్టలేదు. దాంతో కేవలం నెక్లెస్ రోడ్డు, పరిసరాల్లో ఏర్పాటు చేసిన బేబీ పాండ్స్‌లలో నిమజ్జనం నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తజనం ప్రవాహంలా వచ్చారు. ఉదయం 4 గంటల నుంచే ఖైరతాబాద్ రైల్వే గేటు దాకా క్యూ కట్టారు. సమయం పెరిగే కొద్దీ ఈ సంఖ్య అంతకంతకు పెరుగుతూ వచ్చింది. ఇటు ఖైరతాబాద్ మెట్రోస్టేషన్ నుంచి, అటు ఐమ్యాక్స్ థియేటర్ నుంచి లక్డీకాపూల్‌లోని రాజ్‌దూత్ కూడలి నుంచి జనం బారులుతీరారు.

# పేదోడికి చిన్న ఇల్లు ఇవ్వలేనోళ్ళు



**భారాస ఎమ్మెల్యేలు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు**

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫాం హౌస్ భూములపై సమగ్ర విచారణ జరుపాలి**

**మీడియా సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బీయంఆర్ డిమాండ్**

ఎంతోమంది యువత బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు కల్వకుంట్ల కుటుంబం పాలన సాగించిన నిరుపేదల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రాలేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌లు, ప్రభుత్వ భూముల అక్రమణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక్క పేదోడికి కూడ కనీసం చిన్న ఇల్లు కట్టించిన పాపాన పో లేదు కానీ అధికారంలో ఉన్న సమయంలో కల్వకుంట్ల కుటుంబం, వారి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని విమర్శించారు.

# పేదింటి కల.. ఇందిరమ్మ ఇల్లు

సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం తలారం గుద్దాగు గ్రామంలో గూడెం అమృత--గోపాల్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంత గూడు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.



# నేరేడు వాగు వద్ద భారీ గండి..

## రాకపోకలకు బ్రేక్



**బషీరాబాద్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మైల్వార్--లక్ష్మీనారాయణపూర్ డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఎక్మాయి సమీపంలోని నేరేడు వాగు వద్ద రోడ్డుకు భారీ గండి పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ వర్షం కారణంగా రహదారికి భారీ నష్టం వాటిల్లడంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది రహదారి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యతపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న రహదారికి వర్షాల వల్ల నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు .ప్రస్తుతం నేరేడు వాగు వద్ద ఏర్పడిన భారీ గండిని రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే పరిశీలించి, రాకపోకలకు అనుకూలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రాంతవాసులు కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా రహదారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని వారు స్పష్టం చేస్తున్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



# పేదింటి కల.. ఇందిరమ్మ ఇల్లు

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):** సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం తలారం గుద్దాగు గ్రామంలో గూడెం అమృత--గోపాల్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంత గూడు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి జీవితంలో ఎంతో ఆనందకరమైన విషయమని, కొత్త ఇంట్లో అమృత--గోపాల్



కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న



శేఖర్, గ్రామ ఉపసర్పంచ్ నవాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సర్పంచులు లొంక శ్రీనివాస్ గౌడ్, పామెన రాములు, మహిపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మాణిక్యం, రామ్ రెడ్డి, జనార్ధన్, పడాల ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 20వ యజ్ఞ మహోత్సవం**

**ఉప్పల్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని హెచ్‌బీ కాలనీ డివిజన్ ఫేజ్-1 గ్రౌండ్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యం లో నిర్వహించిన 20వ యజ్ఞ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం , సుఖ సంతోషాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణు ల సాంప్రదాయాలు, కళలు, వృత్తి నైపుణ్యాలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,



విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేసోజు లక్ష్మీనారాయణ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సద్గుణ చారి, కేసోజు శ్రీనివాస చారి, సమ్మని మురళీ చారి, శ్యాంసుందర్ చారి,సమ్మని సత్యనారాయణ చారి, మునుగంటి



రాంప్రదీప్, అమ్మనబోలు శ్రీనివాస చారి, బ్రహ్మచారి, పాండు చారి, శంకర్, వెంకటాద్రి, వాసుచారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పై బురద జల్లుతున్నారు

**రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే కాకమునుపే ఫామ్ హౌస్ ఉంది**
**మీ అక్రమ భూధంధాలను కప్పిపుచడం కోసమే టూర్లు !**
**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరేందర్ రెడ్డి**

**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :-** రాజకీయంగా ఎదుగుతున్నాడని ఓర్వలేకనే తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ఎంపీలు, ఇతర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కావాలనే మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు వెళ్లి ఏదో సాధించినట్లు మీడియా ముందు గొప్పలు చెబుతున్నారని తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి విమర్శించారు. అసలు ఈ ఫామ్ హౌస్ ఎప్పుడూ ఏర్పాటు చేసారో తెలుసుకొని మాట్లాడాల్సి ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే తండ్రి విట్టల్ రెడ్డి స్వాధీనంలోనే ఈ ఫామ్ హౌస్ తోట ఎప్పటినుండో ఉందన్నారు. ప్రస్తుతం తాండూరు ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తాండూరు పట్టణం లోని శ్రీ బావికి భద్రేశ్వర దేవాలయం దుకాణ సముదాయంలో జరిగిన అక్రమాలను ప్రశ్నించినందుకు ఎన్ని విధాలుగా టార్చర్ చేశారో మాకు తెలుసన్నారు. తాండూరులో అక్రమ నిర్మాణాలు, ఇసుక,మట్టి దోపిడి వంటి వాటిపై అందరూ చర్చించుకుంటూన్నారని చెప్పారు. ఇంకా చెప్పాలంటే మీ తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి ఫ్యాక్టరీ లో ఎంత అసైన్డ్ భూమి ఉంది అలాగే ఎంత మంది రైతులు నష్టపోతున్నారు అనే దాని పై త్వరలో మేము మా పార్టీ తరపున కార్యచరణ తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మీరు చేసిన వెంచర్ ల పైన భూ దందాలపైన త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్ర పోలీస్ యంత్రాగం మాత్రము మీరేమి చేసిన సహకరిస్తుందన్నారు. తాండూరు లో పట్టు పాడిన మాదకద్రవ్యాలపైన ఒక శ్వేత పత్రం ఇస్తే బాగుంటదని డిమాండ్ చేశారు. తాండూరులో స్వాములు కూడ గంజాయి పండిస్తున్నారు. కోడంగల్ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా చెప్పిన మాటలను మరోసారి గుర్తు చేస్తున్నానని ఎకరాలలో కొని గజాలో బక్రాలకు అమ్ముకున్న



చరిత్ర మీదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కెసిఆర్ ప్రభుత్వం రానుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు యాత్రలుండవు రికార్డుల ప్రకారముగా ఒక్క అక్రమమైన గజముంటే కూడా వదిలి పెట్టబోమని హెచ్చరించారు.

# దూలపల్లి ఎస్‌బిఐ వద్ద హైటెన్షన్ వైర్ తెగిపోవడం కలకలం

**నిబంధనలు పాటించారా? సమగ్ర విచారణ జరపాలి**

**దూలపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి )** దూలపల్లి ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ తెగిపోయిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతంలో హైటెన్షన్ లైన్‌కు సంబంధించిన ఘటన చోటుచేసుకోవడంతో ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల సమీపంలో రహదారులు, నిర్మాణాలు, ఇతర కార్యకలాపాల విషయంలో విద్యుత్ భద్రతా ప్రమాణాలు, నిర్దేశిత క్లియరెన్స్‌లు పాటించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో దూలపల్లి ఎస్‌బీఐ సమీపంలో హైటెన్షన్ లైన్ కింద లేదా దాని పరిధిలో రహదారి ఎలా ఏర్పడింది? అక్కడ ఉన్న నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? విద్యుత్ లైన్‌కు అవసరమైన భద్రతా దూరాలు వాస్తవంగా పాటించబడ్డాయా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.




**అధికారుల పరిశీలన ఎక్కడ?**

భూమి పట్టా అయినా, ఇతర కేటగిరీకి చెందినదైనా విద్యుత్ భద్రతా నిబంధనలు వర్తిస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతాన్ని విద్యుత్ శాఖ అధికారులు గతంలో తనిఖీ చేశారా? లైన్‌కు సంబంధించిన సాంకేతిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించారా? వైర్ తెగిపోవడానికి అసలు సాంకేతిక కారణం ఏమిటి? ప్రమాదకర పరిస్థితులు ముందుగానే గుర్తించబడ్డాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**సంయుక్త పరిశీలనకు డిమాండ్**

దూలపల్లి ఎస్‌బీఐ సమీప ప్రాంతాన్ని విద్యుత్ శాఖ, కొంపల్లి మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. హైటెన్షన్ లైన్ మార్గం, విద్యుత్ వోల్టేజ్, నిర్దేశిత రైట్ ఆఫ్ వే, భద్రతా క్లియరెన్స్‌లు, రహదారి, నిర్మాణాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సంబంధిత సర్వే నంబర్లు, ఎఫ్‌ఎంబీ, స్కెచ్‌లు,




లేఅవుట్ రికార్డులు, నిర్మాణ అనుమతులు, విద్యుత్ శాఖకు సంబంధించిన పాత రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

**'రిపేర్ చేశాం'తో సరిపెట్టొద్దు**

హైటెన్షన్ వైర్ తెగిపోయింది.. మరమ్మతులు చేశామంటూ ఘటనను ముగించకుండా, అసలు కారణాలను సాంకేతికంగా నిర్ధారించాలని స్థానికులు అంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. హైటెన్షన్ లైన్ కింద లేదా భద్రతా పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, ఇతర అడ్డంకులు ఉన్నట్లు విచారణలో తేలితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ ఘటనపై విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ శాఖలు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు.

# గణనాథుడి దీవెనలు అందరికి ఉండాలి




**హైదరాబాద్ ప్రజాజ్యోతి** యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో గణనాధుడి నవరాత్రులు సంధర్భంగా మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని వైఏసీ పౌండర్ రాజేంద్ర పల్నాటి ప్రారంభించారు. అవినీతి రహిత సమాజం కోసం పనిచేస్తున్న తమ సంస్థకు గణనాధుడి అశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తమ కార్యాలయంలో గణనాధుడి పూజ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గణనాధుడిని నిమజ్జనం కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, కొన్నె దేవేందర్, గీతారెడ్డి, స్వప్న, రమేష్ బాబు, ప్రశాంత్, వంశీ కృష్ణ రాజేష్, హరిప్రకాశ్, గంగాధర్, నాగేంద్ర, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



**ఉప్పల్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** రామంతపూర్‌లో శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ గణనాథుని విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, గత 34 సంవత్సరాలుగా లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గణనాథుని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రామంతపూర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా, భక్తులను ఆకట్టుకునేలా భారీ గణనాథుని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు భక్తులందరి పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# అరుణోదయ యూత్ అన్నదాన వితరణ కార్యక్రమం

**గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డి**
**సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అభినందనీయం**

**మొయినాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్‌లో అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సీఐ మల్లికార్జున రెడ్డికి స్వాగతం పలికి కార్యక్రమంలో భాగస్వామిని చేశారు. అన్నదాన కార్యక్రమంలో సీఐ మల్లికార్జున రెడ్డి పాల్గొని భక్తులు, ప్రజలకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం, మానవతా విలువలు పెంపొందుతాయని అన్నారు. ముఖ్యంగా యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. అరుణోదయ యూత్ సభ్యులు చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అరుణోదయ యూత్ సభ్యులు, తూర్పు శ్రీనివాస్ రెడ్డి,స్థానికులు, యువత పాల్గొన్నారు,



# రామంతపూర్ గణేష్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం,

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి గంధం నాగేశ్వరరావుకు కాలనీవాసుల ధన్యవాదాలు**

**ఉప్పల్,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్, గణేష్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యతో బాధపడుతున్న కాలనీ వాసులు తమ సమస్య ను బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు దృష్టికి రావటంతో సమస్య పరిష్కరానికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ప్రత్యేక చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించారు,కాలనీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కి గంధం నాగేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రము లో బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ చాంద్ పాషా, శరత్, సంతోష్ అనంత్ తదితరులు పాల్గొన్నారు,



# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**రాంపల్లి చెరువు, షామీర్‌పేట్ చెరువులో ఏర్పాట్ల పరిశీలన భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత**



**ఉప్పల్ సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి** :గణేష్ నిమజ్జనాన్ని సురక్షితంగా సాఫీగా పరిశుభ్రంగా పర్యావరణహితంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ( ఎం ఎం సి ) కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత జోనల్ కమిషనర్లతో కలిసి రాంపల్లి చెరువులోని నిమజ్జన పాయింట్లు--1, 2తో పాటు షామీర్‌పేట్ చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ నిమజ్జన కేంద్రాల్లో చేపడుతున్న ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, షిఫ్ట్‌ల వారీగా విధుల కేటాయింపు, సిబ్బంది హాజరు, వివిధ శాఖల మధ్య సమన్వయం, భక్తుల రాకపోకలు తదితర అంశాల ను సమగ్రంగా పరిశీలించారు.గణేష్ నిమజ్జన సమయంలో భక్తులు, ప్రజలు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.నిమజ్జన కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం నిమజ్జన ప్రాంతాలకు వచ్చే భక్తులు, విధుల్లో ఉన్న సిబ్బందికి తాగునీటి సౌకర్యాన్ని నిరంతరం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన సంఖ్యలో మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసి, వాటి నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

భక్తులకు స్పష్టమైన మార్గ దర్శకాలు,

నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు మార్గనిర్దేశం చేసేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రవేశం, నిష్క్రమణ, నిమజ్జన ప్రదేశాలు తదితర ప్రాంతాలను స్పష్టంగా గుర్తించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**భద్రతకు ప్రత్యేక చర్యలు**

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు శిక్షణ పొందిన ఈతగాళ్లను (ట్రైనడ్ స్విమ్మర్స్ ) అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. అవసరమైన క్రేన్లు, వైద్య సదుపాయాలు, అత్యవసర సహాయక బృందాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.

విద్యుత్ వెలుగులు, అప్రోచ్ రోడ్లపై దృష్టి

నిమజ్జన కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో తగినంత విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడంతో పాటు, నిమజ్జన పాయింట్లకు వెళ్లే అప్రోచ్ రోడ్లను సక్రమంగా అభివృద్ధి చేసి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.కంట్రోల్ రూమ్ ద్వారా శాఖల సమన్వయం అన్ని శాఖల మధ్య నిరంతర సమన్వయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, నిమజ్జన ప్రక్రియలో ఎదురయ్యే సమస్య ల పై తక్షణ స్పందన ఉండేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. సిబ్బందిని షిఫ్ట్‌ల వారీగా విధుల్లో నియమించి, ఎలాంటి గైర్హాజరు లేకుండా నిరంతర సేవలు అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యత నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. పూలు, ఆకులు ఇతర పచ్చ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, వేరు చేసి డీకంపోజ్ చేసి సహజ ఎరువుగా మార్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆలాగే గణేష్ నిమజ్జనానికి సంబంధించిన ఇతర వ్యర్థాలను సక్రమంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో తరలించి, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు చర్యలు,నిమజ్జన సమయంలో భారీగా భక్తులు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, భక్తుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టాలని కమిషనర్ సూచించారు.



గణేష్ నిమజ్జన ప్రక్రియ మొత్తం సురక్షితంగా, సాఫీగా, పరిశుభ్రంగా పర్యావరణ హితంగా జరిగేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చెరువులు మరియు వాటి పరిసర పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కమిషనర్ సూచించారు.ఈ తనిఖీల్లో జెడ్సీలు సంచిత్ గంగ్వార్ ఐఏఎస్, రాధికా గుప్తా ఐఏఎస్, డిప్యూటీ కమిషనర్లు వాణి, రామలింగం, సూపరింటెండెంట్ ఇంజినీర్లు లక్ష్మణ్, రమేష్ బాబు, డిప్యూటీ ఇంజినీర్లు (డి ఈ ), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏ ఈ ), శానిటేషన్ సిబ్బంది తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# షాబాద్ జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలి చేయాలి

**షాబాద్ లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్యకు పూర్వ విద్యార్థుల వినతి**

**షాబాద్, సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ పూర్వ విద్యార్థులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. షాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని, అనేక మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, భవనాల పునరుద్ధరణ, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు నిధులు అవసరమని పేర్కొన్నారు. అలాగే షాబాద్ మండలంలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు, జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్యను కోరారు. పూర్వ విద్యార్థుల వినతిని



పరిశీలించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత మేరకు చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కుమ్మరి యాదగిరి, బాలరాజు, శ్రీనివాసచారీ, సత్యం నాయి, హరీకుమార్, రాంచెంద్రయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యలు.. నానమ్మలు.. అమ్మమ్మలతో అనుబంధం మరింత బలోపేతం

**వనస్థలిపురం నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు చదువుతోపాటు కుటుంబ విలువలు, సంప్రదాయాలు, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో వనస్థలిపురంలోని నారాయణ ఈ-టెక్నో ఒ ఒలింపియాడ్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలతో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, ప్రత్యేక ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు తమ గ్రాండ్ పేరెంట్స్‌తో కలిసి ఆనందంగా గడుపుతూ వారి అనుభవాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిన్నారుల ప్రదర్శనలు, పెద్దలతో నిర్వహించిన ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఏజీఎం హేమంబర్ మాట్లాడుతూ.. తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు కుటుంబానికి అనుభవాల సంపదగా నిలుస్తారని అన్నారు. వారి జీవిత అనుభవాలు, ఆప్యాయత, విలువలు చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నేటి తరానికి పెద్దల అనుభవాలను పరిచయం చేయడంతో పాటు కుటుంబ బంధాల విలువను తెలియజేయడమే గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రిన్సిపాల్ కుముదవల్లి మాట్లాడుతూ.. తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మల ప్రేమకు వెలకట్టలేమని అన్నారు. పిల్లల జీవితంలో తల్లిదండ్రులతో పాటు గ్రాండ్ పేరెంట్స్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. వారు చెప్పే కథలు, అందించే ఆప్యాయత, నేర్పించే మంచి విలువలు




చిన్నారుల జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పెద్దల పట్ల గౌరవం, కుటుంబంపై బాధ్యత, మన సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు.గ్రాండ్ పేరెంట్స్ మాట్లాడుతూ.. తమ మనుమలు, మనవరాళ్లతో కలిసి పాఠశాలలో ఒక రోజు గడపడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను చూసి గర్వంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవి ప్రసాద్, ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ మహేశ్వరి,ఈ చాంప్స్ కోఆర్డినేటర్ గాయత్రి, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ సుమ,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీరప్ప గడ్డ డివిజన్ లో పలు వినాయక మండపాలలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు,

**ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**

**బీరప్ప గడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అకిటి ఆగం రెడ్డి,**





**ఉప్పల్,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** బీరప్పగడ్డ డివిజన్లో అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలు కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బీరప్పగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ ఆకిటి ఆగం రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా బీరప్పగడ్డ డివిషన్లోని సీతారామ కాలనీ, శ్రీనగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ ఒ గణేష్ టెంపుల్ బీరప్పగడ్డ, బుడిగ జంగాల కాలనీ, బోడుప్పల్ రెడ్డీస్ కాలనీ లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో కాలనీ సంఘాల అధ్యక్షులు సభ్యులు, మండప నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహదూర్‌పల్లిలో గణేష్ మండపాలను దర్శించిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 294 డివిజన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బి.కె.ఆర్. ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని, యువత భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయా కాలనీల్లోని గణేష్ మండపాల నిర్వాహకులు కిషోర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్. సాదు యాదవ్, కుమార్ యాదవ్, పిట్ల శ్రీని, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గాజులరామారం సర్కిల్‌లోని ద్వారకా నగర్, శ్రీ వెన్ఎంక్లేవ్, మహదేవపురం, యండమూరి లేఅవుట్, ఇందిరా నగర్ తో పాటు బాచుపల్లిలోని సత్యం హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ, నిజాంపేట్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయా వినాయక మండపాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రషీద్ బేగ్, ప్రసాద్, ఆరిఫ్, దంపన బోయిన శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, హనుమంత రెడ్డి, దరువు అంజన్న, తెలంగాణ సాయి, సుమన్, జానకిరామ్, శ్రీధర్ గౌడ్, సుబ్బరాజు మరియు మండపాల నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# బాల గంగాధర్ తిలక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**ఉప్పల్,సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి:** గణపతి నవరాత్రులు, సందర్భంగా ఆదివారం నాచారం బాబా నగర్ లో, బాలగంగాధర్ తిలక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అన్న ప్రసాద కార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మేడల మల్లికార్జున్ ,విట్టల్ యాదవ్ బుచ్చన్న గౌల్లూరి ప్రభాకర్, బొల్లు నరసింహ దేవకుమార్ భూపతి అశోక్ ,భాస్కర్ మహేష్ కిషోర్ దీపు నాగరాజు ఏర్పుల నాగరాజు బాల గంగాధర్ తిలక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది,

# శ్రీ సౌభాగ్య చీరల కలెక్షన్స్ గ్రాండ్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** నాచారం రాఘవేంద్ర నగర్‌లోని జాన్సన్ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్స్" ఘనంగా ప్రారంభం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అభిరుచుల కు అనుగుణంగా అన్ని రకాల చీరలు, ఫ్యాన్సీ సారీస్‌తో పాటు నూతన డిజైన్లు అందుబాటు లోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెట్టిన శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్స్ మంచి ఆదరణ పొందాలని, నిర్వాహకులు వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్ ,మారయ్య దుకాణం నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారులు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురానగర్ లో వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా విచ్చేసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు సాయిబాబా ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు,కాలనీ వాసులు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీంద్ర నగర్ కాలనీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కంది శ్రవణ్ రెడ్డి

ముఖ్య అతిథిగా హాజరైన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారు



**ఉప్పల్,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం, భక్తులకు స్వయంగా అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా టెంపుల్ సెక్రటరీ బి. సునిల్ కుమార్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, బాబు, మల్లేష్, స్వామి, రవి కుమార్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక అన్నప్రసాద వితరణలో పాల్గొన్న రాఘవేందర్ గౌడ్





**మేడ్చల్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ 297వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన అన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం 297వ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను రాఘవేంద్ర గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కాలనీ వినాయక కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, సదానంద రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామారావు, అప్పారావు, అమర్‌నాథ్, నవీన్ రెడ్డి, పవన్ తదితరులతో పాటు శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ పరిధిలో రోడ్డు ప్రమాదం.. వృద్ధ మహిళ మృతి



**ఉప్పల్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి ) :** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లర్ నంబర్ 949 వద్ద శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. నాగోల్ నుంచి హబ్సిగూడ వైపు వెళ్తున్న మార్గంలో సుమారు 70 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని వృద్ధ మహిళను ఆల్టో కారు (టీఎస్11యూ2667) ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఆమెను పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సుమారు 03:00 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# గణనాథులని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఈరోజు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.. వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లి డివిజన్ అధ్యక్షురాలిగా బూర్గుబావి దుర్గా అశోక్



**దూలపల్లి సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ దూలపల్లి డివిజన్ అధ్యక్షురాలిగా బూర్గుబావి దుర్గా అశోక్ నూతనంగా ఎన్నికయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గా అశోక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన దుర్గా అశోక్‌కు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయకుడికి అడుగడుగునా హారతులు.. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి )** ఆధిదేవుడికి అడుగడుగునా హారతులు అన్నదాన కార్యమలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నెలకొల్పిన వినాయక మండపాలను సందర్శించి గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొని తదనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా గణేష్ నేత . ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ విఘ్న వినాయకుడి నవరాత్రుల్లో భాగంగా చివరి ఆదివారం కావడంతో అన్ని వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాల్లో నన్ను విశిష్ట అతిథిగా పిలవడం మరి ఆ స్వామివారి ఆశీర్వాదం తీసుకొని కాలనీవాసుల ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడి కలవడం జరిగింది

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన భరతనాట్యం



**ఉప్పల్,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సుందరి రవి చంద్ర శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, శ్లోకాలు, మల్లారి, బొమ్మ బొమ్మ,గణేశా పంచరత్న, గణపతి తాళం, ఆనంద గణపతిమ్, గజాననయుతం, గణనాయక అంశాలను అక్షర, లౌక్య, సహస్ర, జ్యోతిర్మయి కీర్తి, అర్చన, ఆరాధ్య, కేయూరు, సాన్విక హిమాన్వి, అనన్య, జాన్వీ, రెవిక మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు ముల్కనూర్ సాయి లలిత వినోద్ లు విచ్చేసి కళాకారుల ను అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**350 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు.. నిపుణుల వైద్య సేవలు**

**ప్రజలకు చేరువగా ఆధునిక వైద్య సేవలు**

**విద్య,వైద్యం,గూడుకు సహకారం అందించడం అభినందనీయం**

**తలకొండపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజోతి):**గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో తలకొండపల్లిలో ఉచిత న్యూరో వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం సాయికృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.దాదాపు 350 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై ఉచిత వైద్య పరీక్షలు,వైద్యుల సలహాలు,అవసరమైన వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు ప్రజలకు వైద్య సేవలు అందించారు.శిబిరంలో న్యూరో సర్జరీ,న్యూరాలజీ,ఆర్థోపెడిక్స్,స్పైన్ సర్జరీ,జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించారు.తలనొప్పి,పక్షవాత,మూర్ఛ వ్యాధి,నరాల బలహీనత,తలలో కణితులు,నడుము నొప్పి,మెడ నొప్పి,వెన్నెముక సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలపై ప్రజలకు వైద్య సలహాలు అందించారు.న్యూరో సర్జన్



డా.టి.వి.సిద్ధార్థ్,న్యూరాలజిస్ట్ డా.పి.శరత్ చంద్ర,ఆర్థోపెడిక్స్ అండ్ స్పైన్ సర్జన్ డా.ఆర్.శ్రీధర్ రెడ్డి,జనరల్ మెడిసిన్ వైద్యులు డా.విశ్వనాద్ రెడ్డి శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించారు.

### 350 మందికి పైగా వైద్య సేవలు

గ్రామీణ ప్రాంతాల్లో న్యూరో,వెన్నెముక తదితర సమస్యలతో బాధపడుతున్న అనేక మంది ప్రజలు నగరంలోని ప్రత్యేక ఆసుపత్రులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం వారికి ఉపయోగకరంగా మారింది.శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సూచనలు అందించారు.కొంతమందికి ఉచితంగా మందులు కూడా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

### ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ కావాలి

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రత్యేకంగా తలనొప్పి,పక్షవాతం లక్షణాలు,ఫిట్స్,నరాల బలహీనత, వెన్నెముక, మెడ, నడుము సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచించారు.



### వైద్య సేవలకు ప్రజల ప్రశంసలు

ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో స్థానిక ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు అవసరమైన సమయంలో తమ గ్రామానికి సమీపంలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీ సేవలు మరువలేనివి అంటూ వైద్య సేవలను అందించిన వైద్య బృందాన్ని ప్రజలు అభినందించారు.వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేశారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరారు. విశేష సేవలు అందించినందుకు వైద్య నిపుణులకు ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రజా సమస్య ఏదైనా కానీ ....అతడు అడుగు పెట్టాడు అంటే...ఎంతటి సమస్య అయినా పరార్ కావాల్సిందే... విద్య, వైద్యం, గూడు కల్పించేందుకు ఎన్నో వేల మందికి తన వంతుగా సహకారం అందిస్తూ.... ఎంతోమందికి అభయ దాయకుడిగా నిలుస్తున్న ఉప్పల వెంకటేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ నరసింహ,వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,పోతుగంటి కుమార్,గ్రామ పెద్దలు జగదీశ్వర్,దశరథ,విఠల్,శ్రీశైలం,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# లట్టుపల్లి నరహరిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి /హైదరాబాద్,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన ఆమనగల్ పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ చైర్మన్,పడకల్ మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరిరెడ్డి వృద్ధాప్యంతో శనివారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో నరహరి రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీకి,ఆమనగల్ పూర్వ పంచాయతీ సమితి ప్రాంతానికి నరహరిరెడ్డి అందించిన సేవలను కొనియాడారు.ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ,డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి మాజీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పడకల్ సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి,తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు జయపాల్ రెడ్డి,కసిరెడ్డి రామిరెడ్డి,జూలూరు రమేష్,సురేందర్ రెడ్డి,ఓంకారం,గూడూరు గోపాల్ రెడ్డి,ఇంద్రకంటి రాఘవేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆమనగల్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విస్తృత పర్యటన

**ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం**



**తలకొండపల్లి/ఆమనగల్,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఆమనగల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ,మండల ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు.నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,స్థానిక సమస్యలపై చర్చించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.తదుపరి ఆమనగల్ లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు.నిర్మాణ పురోగతిపై అధికారులు,కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పనులను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ పట్టణ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్ ముందు కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం

**అజీజ్‌నగర్ సర్వే నంబర్ 177లో పైలట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్**

**దళితులకు అందాల్సిన భూములను ఆక్రమించారని ఎంపీ చామల ఆరోపించారు**

**అసైన్ భూములను పేదలకే అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నేతల డిమాండ్**



**మొయినాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించినదిగా కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్న ఫామ్‌హౌస్ వద్ద ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. అజీజ్‌నగర్ సర్వే నంబర్ 177లో ఉన్న ఫామ్‌హౌస్ ముందు కాంగ్రెస్ నాయకులు సమావేశమై భూములకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు.
ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అజీజ్‌నగర్‌లో దళితులు, పేదలకు అందాల్సిన భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార బలంతో ఆక్రమించుకున్నట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో పేదలకు చెందాల్సిన భూములపై సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అజీజ్‌నగర్ ప్రాంతంలో సుమారు 162 ఎకరాల భూమికి సంబంధించి పలు ప్రశ్నలు ఉన్నాయని, ఆ భూముల వివరాలను ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అసైన్ భూములు అంటే పేద ప్రజలకు ప్రభుత్వం కేటాయించిన భూములని, అలాంటి భూముల్లో బడాబాబులు ఎలా ఉన్నారనే విషయంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఎంపీ కోరారు. పేదల కోసం ఉద్దేశించిన భూములను తిరిగి అర్హులైన వారికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఫామ్‌హౌస్ కార్యకలాపాలకు సంబంధించి కూడా పలు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. భూముల వినియోగం, నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, రెవెన్యూ రికార్డులు, అసైన్‌మెంట్ భూముల స్థితిగతులపై సంబంధిత శాఖలు పూర్తి వివరాలను వెల్లడించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పేదలకు చెందాల్సిన భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎంపీ మల్లు రవి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, అద్దంకి



దయాకర్, టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ గౌరీ సతీష్, టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 12వ వార్డు కౌన్సిలర్ అవురం విక్రమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొలిగిద్ద సత్యనారాయణ, కౌన్సిలర్ యాదగిరి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్ నాయకులు చేసిన భూముల ఆక్రమణలు, ఫామ్‌హౌస్ వినియోగంపై ఆరోపణలకు సంబంధించి సంబంధిత వ్యక్తుల స్పందన, రెవెన్యూ అధికారుల అధికారిక నివేదికలు వెల్లడికావాల్సి ఉంది.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రక్తదాన శిబిరం

**101 మంది యువకుల రక్తదానం**

**బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమం**



**మొయినాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా మొయినాబాద్ మండల కేంద్రంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి రోడ్డులో ఉన్న జేపీఎల్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 101 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవవచ్చని నిర్వాహకులు తెలిపారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పడమటి మమతారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్, కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్, షాబాద్ కిషన్, జగపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే రెడ్డిపల్లి సర్పంచ్ రాజు, భాకారం సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, మేడిపల్లి సర్పంచ్ శ్రీను, సేవా సంకల్ప్ అభియాన్ చేవెళ్ల అసెంబ్లీ బీజేవైఎం ఇన్‌చార్జ్ షాపురం శ్రీకాంత్, అల్లం సాయి కిరణ్ గౌడ్, కుమ్మరి వెంకటేష్,మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, అల్లం శివరాం ప్రసాద్ గౌడ్, నరేందర్, మంగలి బాల్ రాజ్ ,తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన యువతను నాయకులు అభినందించారు. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



# సామాన్య ప్రజలు నిత్యం వెళ్లే దారిని కబ్జా చేస్తున్న తలకొండపల్లి మాజీ ఎంపీపీ!

**అడ్డుకుంటే బెదిరింపులు....బాధితుడి ఆవేదన**



**తలకొండపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో దారి కబ్జా వివాదం రాజుకుంది.గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ తన అనుచరులతో కలిసి ఇరు ఇండ్ల మధ్య ఉన్న సాధారణ దారిని కబ్జా చేసి అక్రమంగా సిమెంట్ ఫెన్సింగ్ వేస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.గ్రామానికి చెందిన తిరుమణి రఘునందన్ తెలిపిన వివరాల ప్రకారం...తనకు చెందిన ఇల్లు (ఎ.చీశీ: 3-48, సర్వే నెం: 248, విస్తీర్ణం 378 గజాలు) జంగారెడ్డిపల్లి కాలనీలో 20 ఏళ్లుగా ఉందని ఇంటికి వెళ్లే దారిలో,గ్రామ పంచాయతీ వాటర్ పైప్ లైన్ ఉన్న స్థలంలో గ్రామానికి చెందిన తిరుమణి యాదయ్య,రఘురాములు,శ్రీశైలం తదితరులు ఎలాంటి అనుమతి లేకుండా సిమెంట్ పలకలు అడ్డంగా వేసి దారిని మూసివేశారని,దీంతో తాము ఇంటికి వెళ్లలేకపోతున్నామని వాపోయారు.

### అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు:?

ఈ అక్రమ నిర్మాణంపై ఇటీవల తలకొండపల్లి ఎమ్మార్వో,ఎంపీడీవోలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని,అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమిని,దారిని ఆక్రమించి అడ్డగోలుగా ఫెన్సింగ్ వేసిన వారిపై వెంటనే విచారణ జరిపి,ఆక్రమణ తొలగించి తమకు న్యాయం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని,జంగారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిని బాధితులు కోరినట్లు తెలిపారు. విషయం పట్ల ఉన్నత అధికారులు స్పందించి వెంటనే బాధితునికి న్యాయం చేయాలని వారు కోరారు.

# బాకారం గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్**



**మొయినాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలం బాకారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన మాడి వీరారెడ్డికి రూ.16 వేల, రూ.60 వేల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మొయినాబాద్ మండల మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా కాలే శ్రీకాంత్ మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, 4వ వార్డు సభ్యులు బండి అనిల్ ముదిరాజ్, 5వ వార్డు సభ్యులు కొండకల్ల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాలింగాల రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ కొండకల్ల హరినాథ్, నారాయణపురం కరుణాకర్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు ఎర్ర సదానందం, బండి నరహరి ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే నాయకులు మాడి రవీందర్‌రెడ్డి, ఏలిగేపల్లి నాగరాజు యాదవ్, కొమ్మిడి వీరారెడ్డి, ముడిమ్యాల శ్రీకాంత్ ముదిరాజ్, సామ విశాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుడికి చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,

# నేరేడు వాగు వద్ద భారీ గండి.. రాకపోకలకు బ్రేక్

**రోడ్డు పనుల్లో జాప్యం.. రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షణ ఏదీ?**

**పనులు వెంటనే పూర్తి చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**



**బషీరాబాద్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని మైల్వార్--లక్ష్మీనారాయణపూర్ డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఎక్మాయి సమీపంలోని నేరేడు వాగు వద్ద రోడ్డుకు భారీ గండి పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ వర్షం కారణంగా రహదారికి భారీ నష్టం వాటిల్లడంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బంది రహదారి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యతపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న రహదారికి వర్షాల వల్ల నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు .ప్రస్తుతం నేరేడు వాగు వద్ద ఏర్పడిన భారీ గండిని రోడ్లు భవనాల శాఖ అధికారులు తక్షణమే పరిశీలించి, రాకపోకలకు అనుకూలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ప్రాంతవాసులు కోరుతున్నారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు, ప్రమాదాలు తలెత్తకుండా రహదారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని వారు స్పష్టం చేస్తున్నారు. అదేవిధంగా మైల్వార్--లక్ష్మీనారాయణపూర్ డబుల్ రోడ్డు పనులను సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌తో సమన్వయం చేసుకుని వేగంగా పూర్తి చేయించి ప్రజలకు పూర్తిస్థాయి రవాణా సౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పనుల్లో జాప్యం లేకుండా పనుల పురోగతిని అధికారులు చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పేదోడికి చిన్న ఇల్లు ఇవ్వలేనోళ్ళు

**భారాస ఎమ్మెల్యేలు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు**

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఫాం హౌస్ భూములపై సమగ్ర విచారణ జరుపాలి**

**మీడియా సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే బీయంఆర్ డిమాండ్**



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :-** ఎంతోమంది యువత బలిదానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్లపాటు కల్వకుంట్ల కుటుంబం పాలన సాగించిన నిరుపేదల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రాలేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు.హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌లు, ప్రభుత్వ భూముల అక్రమణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక్క పేదోడికి కూడ కనీసం చిన్న ఇల్లు కట్టించిన పాపాన పో లేదు కానీ అధికారంలో ఉన్న సమయంలో కల్వకుంట్ల కుటుంబం, వారి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు మాత్రం ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం అనేకమంది ప్రజలు చేసిన పోరాట ఫలాలు సామాన్యులకు అందాల్సి ఉండగా,గత పదేళ్ల పాలనలో ఒకే ఒక్క కుటుంబానికే ప్రయోజనం చేకూరిందన్నారు. అదేవిదంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లను కేవలం డ్రగ్స్ పార్టీలకు ఉప యోగిస్తు అడ్డంగా దొరికి తాండూర్ ప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. అంతే కాకుండా అప్పటి భారాస ప్రభుత్వం ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు.మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫాం హౌస్ భూమిలో నిర్మాణంకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్ పార్టీలు, ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వంటి వివాదాస్పద ఘటనలన్ని కూడ ఈ ఫాం హౌస్ లోనే జరిగాయని గుర్తు చేశారు. ఇదేనా యువతకు గత బీఆర్ఎస్ నాయకులు ఇచ్చే సందేశం అని ప్రశ్నించారు. ఈ పర్యటనలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, నవీన్ యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానంతో అలరించిన ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ...

**వినాయక మండపంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం**

**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఏడాది ధర్మశాల వినాయక ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహులు, మాజీ కౌన్సిలర్ మల్లేష్, ఎదిరి కృష్ణ, ఉమాశంకర్, ఎన్నవరం సంతోష్, జీవన్ రెడ్డి, జగన్ సెట్ అరవింద్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# అన్నదానం మహాదానం

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**సిద్దాపూర్ లో రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ**





**కొత్తూరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** అన్నదానం మహాదానమని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో ఏషమొని రమేష్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాలయ్య,వైయం తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్,సిద్దపూర్ కంటెస్టెడ్ సర్పంచ్ రెడ్యానాయక్, భైర్కాన్పల్లి మాజీ సర్పంచ్ క్రిష్ణ,యువ నాయకులు నరేందర్ రెడ్డి,ఏషమోని రమేష్,భైర్కాన్ పల్లి శివ యాదవ్,కోడిచర్ల రాందాస్,ఎస్టి సెల్ అధ్యక్షులు భిచ్య నాయక్,బాబురాజ్, నజీర్,ఇద్దుఖాన్,వడ్డే మల్లేష్, మహేందర్ రాజేందర్ రెడ్డి,రాజు చారి,జనార్దన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ ఆరా



**మేడ్చల్, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** యెల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు పరిధిలో కౌన్సిలర్ వాచ్చపల్లి అర్చన శ్రీనివాస్ ఆదివారం వార్డు ప్రజలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ, చెత్త సేకరణ తదితర మౌలిక సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని వార్డు ప్రజలకు సూచించారు, సమస్యల పరిష్కారానికి నిత్యం పాటుపడతానని కౌన్సిలర్ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో విగ్నేషుని నిమజ్జన మహోత్సవం

**విఘ్నేశ్వరునికి పూజలు చేసిన పొన్న చైతన్య కృష్ణారెడ్డి**





**షాబాద్ సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం కేంద్రంలోని నాందార్ ఖాన్ పేట్ గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, యువకులు భక్తిగీతాలు, ఆటపాటలతో సందడి చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొన్న చైతన్య కృష్ణారెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం భక్తుల సమక్షంలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 20 (ప్రజాజోతి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామపంచాయతీకి చెందిన జనిగే లక్ష్మమ్మ మృతి చెందగా,ఆమె కుటుంబానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు.బాధిత కుటుంబానికి రూ. 4,000 ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు.ఈ విషయాన్ని జిల్లెల శ్రీశైలం,జోగు రమేష్ ద్వారా తెలుసుకున్న కాసు శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చెవిటి విజయ్,బండగల చందు,జోగు విజయ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బర్ల చెన్నయ్య,అత్తెన పాండు,గుమ్మడి మల్లేష్,చెవిటి మహేష్,నరేష్,బ్యాగరీ రమేష్,కృష్ణయ్య,శంకరయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయానికి సమ్మక్క-సారలమ్మ పేరు పెట్టాలి: రవీందర్ మహారాజ్



**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వరంగల్ విమానాశ్రయానికి సమ్మక్క-సారలమ్మల పేరు పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. వరంగల్ విమానాశ్రయానికి పేరు సూచించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో, డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రతిపాదించిన "సమ్మక్క-సారలమ్మ విమానాశ్రయం" పేరుకు రవీందర్ మహారాజ్ మద్దతు తెలిపారు. తెలంగాణలోని బహుజన సమాజం ఆరాధించే వీరనారీమణులైన సమ్మక్క-సారలమ్మల పేరు విమానాశ్రయానికి పెట్టడం సముచితమని ఆయన అన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న ఇతర పేర్లపై కూడా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుజనుల ఆకాంక్షలను గౌరవిస్తూ సమ్మక్క-సారలమ్మల పేరునే వరంగల్ విమానాశ్రయానికి ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుని బహుజన సమాజం మనోభావాలను గౌరవించాలని రవీందర్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.

**జన్నారం :** జన్నారం మండల కేంద్రం లోని జ్యోతి గార్డెన్‌లో ఆదివారం రోజున ఇటీవల రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్ సి టి చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.తరగతి గదిలో ఉపాధ్యాయుడు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థి జీవితంపై ప్రభావం చూపుతుందని తెలిపారు.విద్యార్థుల భవితకు, దేశ భవిష్యత్తుకు గురువే మార్గదర్శి అని కొనియాడారు. అటువంటి గురువులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సన్మాన గ్రహీతలు మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ బోర్లకుంట రాజయ్య నేత,జిల్లా స్థాయి ఉత్తమ పాఠశాల చింతగూడ కు చెందిన కామెర శంకర్, ఉత్తమ ఉపాధ్యాయులు బాదావత్ ప్రకాష్ నాయక్ ,దుర్గం భూమన్న జాడి రాజలింగం లతో పాటు నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న, జిల్లా అధ్యక్షులు రామటంకి శ్రీనివాస్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటయ్య ,నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ సీనియర్ నాయకులు జనుగురి మల్లయ్య, దుర్గం నందయ్య అల్లూరి వినోద్ దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 రకాల స్వీట్లు, 108 ప్రసాదాలతో గణనాథుడికి ఘన నైవేద్యం

**మంచిర్యాల,** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ సృష్టి ఎంక్లేవ్ అపార్ట్‌మెం ట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అనంతరం 108 రకాల స్వీట్లు, 108 రకాల ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ కాలనీవాసులు భక్తిశ్రద్ధల తో గణనాథుడిని పూజించి, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో పేరం రాజయ్య--జోత్స్న దంపతులు, న్యాయవాది అలేఖ్య నటేశ్వర్, ఎథిక్ అకాడమీ యాజమాన్యం, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సతీష్‌రావు, చౌదరి, రాజగోపాల్‌తో పాటు మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సామూహికంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను కాలనీవాసులు అభినందించారు.

# అగర్వాల్ నాయకత్వానికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం



**బంజారాహిల్స్,సెప్టెంబర్20 (రాజధాని న్యూస్) :** తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు, పారిశ్రామికవేత్త చంద్రకాంత్ అగర్వాల్ అలాగే తలసేమియా మరియు సికిల్ సెల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి లు అవలంభించిన నాయకత్వానికి, అసాధారణ సేవలకు గుర్తింపుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మకమైన ఇండియన్ హ్యుమానిటేరియన్ అవార్డును బహుకరించింది. ఈ అవార్డు ధృవీకరణ పత్రం వైద్య రంగం, స్వచ్ఛంద రక్తదానం, విద్య, రోగుల సంక్షేమం మరియు సమాజ అభివృద్ధికి వారు చేసిన విశేష కృషిని గుర్తించింది. తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీలో అగర్వాల్ అందించిన నాయకత్వాన్ని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించింది. జాతీయ స్థాయిలో ప్రచారం చేయడం, కమ్యూనిటీ కార్యక్రమాలు మరియు రోగులకు, వారి కుటుంబాలకు విద్యాపరమైన మద్దతు అందించడంలో ఆయన చేసిన కృషిని ఇది కొనియాడింది. తలసేమియా మరియు సికిల్ సెల్ రుగ్మతలకు సంబంధించి అవగాహన కల్పించడం, నివారణ చర్యలు తీసుకోవడం, రోగి సంరక్షణ మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలను బలపరచడంలో ఆయన కృషి ఎంతో తోడ్పడిందన్నారు. సమాజంలో ఆశను, గౌరవాన్ని, మరియు సానుకూల మార్పును తీసుకురావడానికి తలసేమియా మరియు సికిల్ సెల్ చేస్తున్న అంకితభావం ఆయన మానవతా సేవకు ప్రతిబింబంగా గుర్తింపు పొందిందన్నారు.

## మాజీ సైనికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు... తీవ్ర అభ్యంతరకరం



**సోమాజిగూడ,సెప్టెంబర్20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు ఎదర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిద్ధిపేట జిల్లా ఎక్స్ సర్వీస్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు తెలంగాణ మాజీ సైనికుల సంక్షేమం ఉద్యోగ ఉపాధి సమస్యలపై చార్జిషీట్ పేరుతో రూపొందించిన బుక్లెట్ ను అసోసియేషన్ కార్యదర్శి చంద్రం , సంయుక్త కార్యదర్శి స్కైలాబ్ రెడ్డి ల తో కలిసి సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియా ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 వేల మంది మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు ఉన్నాయని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు తెగించి పోరాటం చేసిన మాజీ సైనికుల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు, తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. టీజీపీఎస్సీ ఉద్యోగాలలో మాజీ సైనికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, స్థానికత సమస్య సైనికుల పిల్లలకు శాపంగా మారుతుందని, అసైన్డ్ భూములలో, హౌసింగ్ సొసైటీలలో మాజీ సైనికులకు జరుగుతున్నటు అన్యాయం వంటి సమస్యలు పట్టిపీడిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాజీ సైనికుల సమస్యల పట్ల ప్రత్యేక సమావేశాలు నిర్వహించి చట్టాలు తీసుకురావాలని కోరారు. అలాగే తెలంగాణ ఎక్స్ సర్వీస్మెన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మాజీ సైనికుల కోసం ప్రతి జిల్లాలో కమ్యూనిటీ హాల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల భద్రతలో రాజీ వద్దు

వసతి భోజనం రవాణా ఏర్పాట్లపై నిర్వాహకులదే పూర్తి బాధ్యత

తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రవి కుమార్ ప్రధాన కార్యదర్శి డా.టి.కృష్ణారెడ్డి





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** జిల్లాల్లో నిర్వహించే త్రోబాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల పట్ల నిర్వాహకులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రవి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.టి.కృష్ణారెడ్డి సూచించారు. క్రీడాకారుల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాల్లో నిర్వహించే త్రోబాల్ పోటీలకు వచ్చే క్రీడాకారులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం, సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించడం నిర్వాహకుల బాధ్యత అన్నారు. క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తే వారు మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల సంక్షేమం, పోటీల నిర్వహణకు సంబంధించి జిల్లా సంఘాలకు రాష్ట్ర కమిటీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా త్రోబాల్ క్రీడ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డా.కె.ఎన్.పూర్ణచంద్రరావు, కోశాధికారి షేక్ జమీల్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీధర్, నాయకులు పద్మ గౌడ్, ప్రవీణ్ చారి, పూలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో పలు గణనాథులను దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి :** ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పలు కాలనీలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఏర్పాటు చేసిన వినాయక మండపం ఉప్పల్ ఓల్డ్ భారత్ నగర్(భూలక్ష్మి ఫ్రెండ్స్ అసోసియేషన్) శ్రీరమణ పురం కాలనీ టీవీ కాలనీ వెంకట్ రెడ్డి నగర్ శ్రీ శ్రీ నగర్ కాలనీ(ఉప్పల్) ఓల్డ్ రామంతాపూర్ చిన్న జండా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకమండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయువు అరోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## ఏకదంతుని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్

.ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఘనంగా గణేశ్ నవరాత్రి వేడుకలు




**బోయినపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భరత్ కుమార్ (బబ్లు) నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఎంపీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలను నిర్వహిస్తూ, నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నూతన కార్యవర్గ సభ్యు తిరుపతి యాదవ్, యువ నాయకులు, ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉప్పల్ భగాయత్ లో గణేష నవరాత్రి ఉత్సవాలు



**ఉప్పల్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి :** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ప్రతిరోజు భగాయత్ వాసుల ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు అశేష భక్త జనానికి తీర్థప్రసాదాల వితరణ, విశిష్ట అతిధులు దర్శించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ శ్రీ చింజీవులు (ఐఏఎస్ ),మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బీజేపీ నాయకులు జి కృష ఎం లక్ష్మణ్ ,జి దేవేంద్ర రెడ్డి గారుగణనాధుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## ఎల్మకన్య పిఏసిఎస్ చైర్మన్ గా జనార్ధన్ రెడ్డి నియామకం



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలో మొదటిసారిగా సహకార సంఘాల ఎన్నికలు రద్దుచేసి నామినేటెడ్ పదవులుగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలి కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ళ జనార్ధన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరాయంగా పనిచేసిన నాయకుడికి తగిన గుర్తింపు రావడంతో పలువురు కాంగ్రెస్ అభిమానులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎల్మేకన్య కోఆపరేటివ్ సొసైటీకి చైర్మన్గా ఎంపిక చేయడం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ చెప్పారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని గుర్తు చేశారు.



## ‘కదిరి కాళిదాస్’.. ‘కాకా’ నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!

మెగాస్టార్ చిరంజీవి  మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’  ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లాడుతూ తన పాత్రకు సంబంధించి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన ‘కదిరి కాళిదాస్’ అలియాస్ ‘సత్యం’ అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజలకోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తారని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా ‘కదిరి కాళిదాస్’ రూపంలో ఆయన అసలు నిజస్వరూపం బట్టబయలవుతుందని సమాచారం.వీశీజఱవం ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్.. ‘సమవర్తి’ టీజర్ రిలీజ్

వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సమవర్తి’. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో ‘మహాదేవ్’ అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే “ఈసారి మిస్ అవ్వదు” అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి.తెలంగాణ వార్తలు అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

## ‘ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’.. రష్మిక యాక్షన్ టీజర్



టాలీవుడ్ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ మూవీ మైసా. ఈ  చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్‌లో రష్మిక లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.  ‘అలసిపోయాను.. ఆగిపోయాను.. ఓడిపోయాను’ అనే రష్మిక డైలాగ్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. ఈ టీజర్ చూస్తుంటే తనకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసే మహిళ పాత్రలో రష్మిక కనిపించనున్నట్లు తెలుస్తోంది. ‘యుద్ధానికి ఆయుధమంటే భయం కానీ.. ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’  అనే డైలాగ్ మైసాపై మరింత ఆసక్తి పెంచుతోంది. రష్మిక ఫైట్ సీన్స్ చూస్తుంటే ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బేజోయ్ సంగీతమందిస్తున్నారు.




## ఎమోషన్... థ్రిల్

దినేష్ తేజ్, దశ్విక .కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం. ‘తత్వం’. అర్జున్ కోల దర్శకత్వంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి నిర్మించిన ఈ చిత్రం అక్టోబరు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా అర్జున్ కోల మాట్లాడుతూ -- “మన చుట్టూ జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈ కథను తయారు చేసుకున్నాను.  వంశీగారి ‘అన్వేషణ’ సినిమా తరహాలో ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఇది. ఈ చిత్రంలోని ఓ ట్విస్ట్ ప్రేక్షకులకు షాకింగ్‌గా ఉంటుంది” అని చెప్పారు. “మంచి ఎమోషనల్ థ్రిల్లర్ సినిమా ఇది” అన్నారు నిర్మాతలు. ఈ సినిమాకు సంగీతం: చేతన్ భరద్వాజ్.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V.